# నవజ్యోతి

తెలుగు దిన పత్రిక

ప్రచురణ : తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 85 ఎడిటర్: ఎం.లక్ష్మణ్ వెల 5/- బుధవారం 7-1-2026 పేజీలు: 8





రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 192లో ఉన్న ప్రభుత్వ భూమి ఇప్పటికే పూర్తిగా కబ్జాలకు గురైందని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఒక్కరోజులో జరిగిపోయిన ఆక్రమణ కాదు. సంవత్సరాలుగా సాగుతున్న అక్రమాల పరంపర దీనికి రెవెన్యూ యంత్రాంగం ప్రత్యక్షఉపరోక్ష మద్దతు ఉందన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులు ఇప్పుడు కబ్జాదారులకు ఏటీఎంలా మారిపోయారని గ్రామ ప్రజలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. డబ్బు ఇస్తే మౌనం, డబ్బు లేకపోతే నిబంధనలు అన్నట్టుగా వ్యవస్థ పనిచేస్తోందని వారు మండిపడుతున్నారు.

- చేవెళ్ల, జనవరి 06 (నవజ్యోతి దినపత్రిక)




## జోరుగా జన్వాడ ప్రభుత్వ భూమిలో

# అక్రమ నిర్మాణాలు

**ఈ రోజు జన్వాడ గ్రామం రేపు మరో గ్రామం**

- ప్రభుత్వ భూమి అంటే ప్రజల ఆస్తి
- ప్రభుత్వ భూములు ప్రైవేట్ ఆస్తులుగా మారుతున్నాయి
- సర్వేనెంబర్ 192 పై ప్రత్యేక కమిటీతో విచారణ చేపట్టాలి
- ప్రభుత్వ భూములు కబ్జాదారుల చేతుల్లో బందీ
- అధికారుల ఆశీర్వాదం లేకుండా కబ్జా చేసుడు సాధ్యమేనా?




బోర్డు పెట్టారు బాధ్యత వదిలేశారు. ఇది ప్రభుత్వ భూమేనని గుర్తించిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్వయంగా అక్కడికి వచ్చి 'ఇది ప్రభుత్వ భూమి' అంటూ బోర్డు ఏర్పాటు చేశారు. అప్పట్లో అక్రమాలు ఆగుతాయని గ్రామస్తులు భావించారు. కానీ అది కేవలం కంటి తుడుపు చర్యగా మిగిలిపోయింది. నెల రోజులు గడవకముందే మళ్లీ యథేచ్ఛగా నిర్మాణాలు మొదలయ్యాయి. బోర్డు వుంది చట్టం ఉంది కానీ చర్య మాత్రం శూన్యం. ఇది చూసిన స్థానికులు తహసిల్దార్‌ను ప్రశ్నిస్తే ఆయన నుంచి వచ్చిన సమాధానాలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆరోపిస్తున్నారు. మాకు తెలియదు, చూస్తాం, పైనుంచి ఆదేశాలు లేవు అంటూ తప్పించుకునే ప్రయత్నం చేశారని గ్రామస్తులు చెబుతున్నారు.

**కబ్జాలు ఎలా సాధ్యమయ్యాయి?**

ప్రభుత్వ భూమిలో భారీ నిర్మాణాలు జరుగుతున్నా, నిర్మాణ సామగ్రి తరలింపులు జరుగుతున్నా, రోడ్లు వేసినా, ప్లాట్లు వేసినా రెవెన్యూ శాఖకు ఎలా తెలియదు? ఇదంతా అధికారుల ఆశీర్వాదం లేకుండా సాధ్యమా? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం లేదు. ప్రభుత్వ భూములు ప్రైవేటు ఆస్తులుగా మారిపోతుంటే రికార్డులు మార్చబడుతున్నాయా? లేఅవుట్ అనుమతులు (మిగతా 2వ పేజీలో)

## హైదరాబాద్‌వాసులను కాలుష్యం నుంచి

# రక్షించాలనేదే మా లక్ష్యం

### మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, (నవజ్యోతి ప్రతినిధి):

రేపటి తరాల భవిష్యత్ కోసం హిల్ట్‌పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హిల్ట్‌పాలసీపై చర్చ సంరద్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. "హిల్ట్‌పాలసీని సాదాసీదా భూమార్పిడిగా చూస్తున్నారు. దీనిపై సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తాం. హిల్ట్ పాలసీ ద్వారా పారిశ్రామిక ప్రాంతం.. నివాస ప్రాంతంగా మారుతుంది. ఓఆర్ఆర్ లోపలి ప్రాంతాల్లో కాలుష్యం లేకుండా చేసేందుకు సీఎం యత్నిస్తున్నారు. నగరంలోని పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలివైపునకు తరలిస్తాం.


ఈ పాలసీ మేము కొత్తగా చేస్తున్నది కాదు. దీనికోసం విస్తృతంగా చర్చలు జరిగాయి. వనరులు సమకూర్చుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది. హిల్ట్ పాలసీ గురించి తెలియకుండా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. పారిశ్రామికవేత్తల భూములను.. ప్రభుత్వ భూములని ప్రచారం చేస్తున్నారు. జీవో ఎంఎస్ 19కు సంబంధించి లీజు భూములపై ప్రభుత్వానికి సర్వాధికారులు ఉంటాయని గత ప్రభుత్వం జీవో తెచ్చింది. స్వచ్ఛందంగా ముందుకు వస్తే భూములు కన్వర్ట్ చేస్తాం. నగరవాసులను కాలుష్యం నుంచి రక్షించాలన్నదే మా లక్ష్యం. మా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హేతుబద్ధత, శాస్త్రీయత ఉండాలని చూస్తున్నాం. భవిష్యత్ గురించి ఆలోచించే మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది" అని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు.



## రాజేంద్రనగర్ కోర్ట్ ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు

3

లోపలి పేజీల్లో..



## ఇక్కడే ఉన్నా.. వచ్చి నన్ను తీసుకెళ్లండి

ట్రంప్‌నకు కొలంబియా అధ్యక్షుడి సవాల్



## సిద్దిపేటలో నూతన సర్పంచులకు, ఉప సర్పంచులకు ఆత్మీయ సన్మానం




## ఉప సర్పంచ్‌కు మిత్ర బృందం సన్మానం

## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్...

# ఇవే అభివృద్ధి మంత్రం

- 2026లోనూ పెట్టుబడుల ఫ్లో ఏపీ వైపే ఉండాలి
- విద్యుత్ రంగంలో సంస్కరణలు తెచ్చాం.. ట్రూ డౌన్ కు నాంది పలికా
- 14వ ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు



అమరావతి, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):

2025వ సంవత్సరంలో టీమ్ వర్క్‌తో చేయడం వల్లే పెట్టుబడుల్లో బెటర్ రిజల్ట్స్ సాధించామని... ఈ 2026లోనూ అదే ఉత్సాహంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులకు, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 14వ ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయి (మిగతా 2వ పేజీలో)

# గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్

### భట్టి విక్రమార్క



హైదరాబాద్, (నవజ్యోతి ప్రతినిధి):

సింగరేణి కార్మికుల సంక్షమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 75 రోజుల్లో గోదావరిఖనిలో క్యాత్ ల్యాబ్ ప్రారంభిస్తామని చెప్పారు. సింగరేణిపై శాసనసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. "32 మంది వైద్యుల కోసం నోటిఫికేషన్ ఇచ్చాం. త్వరలో భర్తీ చేస్తాం. 176 మంది పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియ జరుగుతోంది. సింగరేణి ఆస్పత్రుల్లో మార్చి నాటికి వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేస్తాం. విశ్రాంత ఉద్యోగులు అక్కడ మందులు అందించేలా చర్యలు చేపడతాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.



## కవిత రాజీనామాకు

# ఆమోదం

హైదరాబాద్, (నవజ్యోతి ప్రతినిధి):

తన ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట్ల కవిత చేసిన రాజీనామాకు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆమోదం తెలిపారు. నిజామాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన కవిత... గత ఏడాది సెప్టెంబర్ 3న తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాజాగా రాజీనామాను ఆమోదించడంతో.. ఎమ్మెల్సీ స్థానానికి నోటిఫికేషన్ జారీ అయ్యింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కవితను సస్పెండ్ చేయడంతో ఆ పార్టీతోపాటు, తద్వారా వచ్చిన ఎమ్మెల్సీ పదవికి ఆమె రాజీనామా చేశారు. తన రాజీనామాను ఆమోదించాలని రెండు మూడు సార్లు మీడియా ముఖంగా కవిత విజ్ఞప్తి చేసినప్పటికీ ఆమోదించలేదు. సోమవారం మండలిలో మాట్లాడుతూ ఆమె భావోద్వేగానికి గురయ్యారు. తన రాజీనామాను ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరగా.. భావోద్వేగాలతో తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించాలని ఆయన సూచించారు. అయినప్పటికీ.. తన రాజీనామాను ఆమోదించాలని సభాముఖంగా ఆమె మరోసారి విజ్ఞప్తి చేయడంతో తాజాగా ఆమోదించారు.

# పేమెంట్ కోటాలో రేవంత్‌కు సీఎం పదవి

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



జనగామ, (నవజ్యోతి ప్రతినిధి):

కాంగ్రెస్‌లో అనేక మంది సీనియర్లను కాదని పేమెంట్ కోటాలో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకంట్ల తారకరామారావు ఆరోపించారు. జనగామ జిల్లా కేంద్రంలో మంగళవారం నూతనంగా గెలిచిన బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. "ఏ వాగు, ఏ వంక ఎక్కడ ఉందో సీఎంకు తెలియదు. దేవాదుల.. గోదావరి కిందనే ఉందా? అని అడగటం ఆయన అజ్ఞానాన్ని తెలియజేస్తుంది. అలాంటి వ్యక్తి శాసనసభలో నీళ్ల గురించి.. కేసీఆర్‌కు చెబుతారట.. ఇంతకంటే హాస్యాస్పదం మరొకటి ఉండదు. కేసీఆర్‌ను ఉరి తీయాలని రేవంత్‌రెడ్డి అంటున్నారు.. దశాబ్దాలుగా ఆంధ్ర పాలకుల ఆధిపత్యం కింద నలిగిపోతున్న తెలంగాణను స్వరాష్ట్రం సాధించినందుకు చంద్రశేఖర్ రావును ఉరి తీస్తారా? నేను మా నాన్న పేరు చెప్పుకొంటానని సీఎం ప్రచారం చేస్తున్నారు.. బరాబర్ చెబుతా.. తెలంగాణ తెచ్చిన వ్యక్తి మా నాన్న. ఆ విషయంలో మీకొచ్చిన సమస్యేంటీ? చరిత్రలో కిరణ్‌కుమార్‌రెడ్డి అనే ముఖ్యమంత్రిని మరిచిపోయినట్లు రేవంత్‌రెడ్డికి ఆ గతి పడుతుంది' అని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, నన్నపునేని నరేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి




**బీర్కూర్, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**
క్లబ్ ఆఫ్ బీర్కూరు ఆధ్వర్యంలో కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో 6, 7 ,8 తరగతుల విద్యార్థిని విద్యార్థులకు ,"పోషకాహారం విలువలు, ఆహారం వృధా వల్ల కలిగే నష్టాలు" అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో మంచి ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని ఆ లక్ష్యం నెరవేరే వరకు కష్టపడి కృషి చేయవలసి ఉంటుందని తెలియజేయడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కుర్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందని గుర్తు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బీర్కూర్ ప్రెసిడెంట్ సీతాలే రమేష్,జోనల్ ఇన్చార్జ్ కొత్తూరు సంతోష్ కుమార్, లయన్స్ సభ్యులు రషీద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లత, ఉపాధ్యాయులు నాగరాజు, నరేంద్ర ప్రసాద్, వెంకటేష్, హాజీ, బాలరాజు పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ మహమ్మద్ వాజీద్ డైరీ బహుకరణ



**సదాశివపేట, జనవరి 5 (నవజ్యోతి దినపత్రిక):**
నూతన సంవత్సరం సందర్భంగా నయాబ్ వెంచర్ అధినేత డాక్టర్ మహమ్మద్ వాజీద్ ఆధ్వర్యంలో బేగంబజార్ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్ గౌడ్ కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం, 2026 డైరీ ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ వాజీద్ మాట్లాడుతూ 2026 సంవత్సరం అందరికీ కలిసి రావాలని సకాలంలో వర్షాలకు వచ్చి పాడిపంటలతో సస్యశ్యామలశీగాఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు.



## నాయకుని ఆత్మీయ విందు కు హాజరైన పోచారం భాస్కర్ రెడ్డి

**బీర్కూర్, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**
బీర్కూర్ మండల నాయకుడు మియ్యాపురం శశికాంత్ తన స్వగృహం లో అత్యంత విందుకు హాజరైన తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్,రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డి లు ఈ కార్యక్రమం లో మండల నాయకులు ఆత్మీయులు పాల్గొన్నారు. ముందుగా వారికి పుష్పగుచ్ఛం తో ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించిన నాయకుడు మియ్యాపురం శశికాంత్. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు మండల నాయకులు పాల్గొన్నారు.



## ఉప సర్పంచ్ కు మిత్ర బృందం సన్మానం

**సదాశివపేట, జనవరి 5 (నవజ్యోతి దినపత్రిక):**
రేజింతల్ ఉప సర్పంచ్ కు సన్మానం నిర్వహించిన మిత్రబృందం సదాశివపేట మండలంలోని రేజింతల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్‌గా విజయం సాధించిన ముక్క గళ్ళ అశోక్ కు ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చత్రపతి శివాజీ యువసేన అధ్యక్షులు శ్రావణ్ కుమార్, చత్రపతి యువసేన నాయకులు నర్సింలు, సామ్రాట్ గోవర్ధన్ సివిల్ సప్లై విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సంగారెడ్డి జిల్లా డైరెక్టర్ పాల్గొని విజయవంతం చేశారు. భవిష్యత్తులో అనేక ఉన్నతమైన పదవులను స్వీకరించాలని, మనస్ఫూర్తిగా అభినందించడం జరిగింది.

## కబడ్డీ ఈగల్ ప్రీమియం లీగ్




**బీర్కూర్, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**
కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామం లో ఈగల్ ప్రీమియం లీగ్ ఆధ్వర్యం లో అండర్ 19 కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజర్స్ మణికంఠ,వివేక్, బన్నీ లు తెలిపారు. బీర్కూర్ గ్రామం లో మహాత్మా జ్యోతిభాపులే పాఠశాల పరిసర ప్రాంతంలోని గ్రౌండ్ లో గురువారం 8/01/2026 నాడు నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజర్స్ తెలిపారు. ఆసక్తి గల ఎవరైనా 20 సంవత్సరాల లోపు వారు 700 రూపాయల ఎంట్రీ రుసుము కట్టవలసి ఉంటుంగి అని అన్నారు. మొదటి బహుమతిగా 7వేల రూపాయలు,రెండవ బహుమతి గా 3500 రూపాయల నగదు బహుమతి అందచేయనున్నట్టు తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నంబర్స్ కి సంప్రదించగలరు.మణికంఠ 8885284489,వివేక్ 9392801527,బన్నీ 8523046625.



## అధికారుల నిర్లక్ష్యరౌ చెరువుల్లో విషపు కాలుష్యం

- పరిశ్రమల దుష్ప్రభావాన్ని 'బ్యాక్టీరియా' పేరుతో కప్పిపుచ్చే ప్రయత్నంపటాన్చెరు

**(గుమ్మడిదల), జనవరి 5 (నవజ్యోతి దినపత్రిక):**
బొంతపల్లి, దోమడుగు పరిసర ప్రాంతాల్లోని చెరువులు పరిశ్రమల వ్యర్థాలతో విషపూరితంగా మారుతున్నాయి. హెటిరో పరిశ్రమల నుంచి వెలువడుతున్న రసాయన వ్యర్థాలు నిర్బంధం లేకుండా చెరువుల్లోకి చేరుతుండటంతో నీరు గాఢరంగు దాల్చి భరించలేని దుర్వాసన వెదజల్లుతోంది. అయినా సంబంధిత శాఖల అధికారులు మౌనంగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.కాలుష్య ప్రభావంతో తాగునీటి వనరులు పూర్తిగా దెబ్బతింటుండగా, గ్రామాల్లో చర్మవ్యాధులు, జ్వరాలు విస్తరిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, యాజమాన్యాలకు తలొగ్గి తప్పుడు నివేదికలు తయారు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెరువుల నీరు బాక్టీరియా, సూర్యరశ్మి కారణంగానే రంగు మారిందంటూ పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న వాదనలను ప్రజలు కొట్టిపారేస్తున్నారు. వాస్తవ కాలుష్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నంగా ఈ వివరణలు ఉన్నాయని, అధికారుల అండతో పరిశ్రమలు బాధ్యత నుంచి తప్పించుకుంటున్నాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా ఆందోళన తప్పదని హెచ్చరిస్తున్నారు.



## ఎలయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్షలు

**బీర్కూర్, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**
బీర్కూర్ మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం లో భాగంగా లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 30 మందికి పరీక్షలు నిర్వహించగా 7మంది నీ మెరుగైన వైద్యం కొరకు బోధన్ లయన్స్ క్లబ్ కు పంపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కొట్టూరి సంతోష్, మేకల విట్టల్,రషీద్ లు పాల్గొన్నారు.

# ఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాద్ ఐఐసిటి

- మధ్య అవగాహన ఒప్పందం
- హైదరాబాదులోని విద్యా పరిశోధన రంగాన్ని మరింత బలోపేతం చేస్తుంది
- భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యవంతుల తయారీలో కీలకపాత్ర పోషిస్తుంది

**చేవెళ్ల, జనవరి 06 (నవజ్యోతి దినపత్రిక):**
హైదరాబాద్‌కు చెందిన ఐసీఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ ఆధ్వర్యంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మికల్ టెక్నాలజీ హైదరాబాద్ మధ్య విద్య, పరిశోధన, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంపొందించేందుకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐసీఎఫ్ఏఐ టెక్ డైరెక్టర్ డాక్టర్ .ఎల్. నారాయణ, డాక్టర్ కరిపెడ్డి రామకృష్ణ, డాక్టర్ వి. శ్రీలలిత, డాక్టర్ రవి గుజ్జుల, డాక్టర్ కేశవరావు సైకం ఐఎఫ్ హెచ్ ఈ తో పాటు, ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస రెడ్డి, కేఐఎం ఛైర్ డాక్టర్ ఎస్. రామమోహన్, డాక్టర్ డి. దామోదర్, ప్రసెన్జిత్ దాస్ ఐఐసిటి పాల్గొన్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రెండు సంస్థలు సంయుక్త పరిశోధన కార్యక్రమాలు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులను సంయుక్తంగా నిర్వహించనున్నాయి. అలాగే అధ్యాపకులు, పరిశోధకుల మధ్య జ్ఞాన మార్పిడి, అకాడమిక్ సహకారాన్ని ఈ ఒప్పందం మరింత బలోపేతం చేయనుంది. ఈ ఎం ఓ యు యొక్క ప్రధాన లక్ష్యాలు, సంయుక్త పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడం. విద్యార్థులకు



ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు, నైపుణ్య శిక్షణ అవకాశాలు కల్పించడం. సంయుక్త అకాడమిక్ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు మరియు సదస్సులు నిర్వహించడం. అధ్యాపకుల పరస్పర సహకారం నిపుణుల ఉపన్యాసాలను ఏర్పాటు చేయడం. ఈ సందర్భంగా ఐఎఫ్ హెచ్‌ఈ, ఐఐసిటి ప్రతినిధులు మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం విద్యా నాణ్యతను మెరుగుపరచడంలోనే కాకుండా పరిశోధనల ద్వారా సమాజాభివృద్ధికి గణనీయమైన దోహదం చేస్తుందని తెలిపారు. ఈ సహకారం హైదరాబాద్‌లోని విద్యాఉపరిశోధనా రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యవంతుల తయారీలో కీలక పాత్ర పోషిస్తుందని వారు పేర్కొన్నారు.

## జోరుగా జన్వాడ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజీ తరువాయి)




ఎలా వస్తున్నాయి? ఎవరెవరు లాభపడుతున్నారు. అన్న అంశాలపై సమగ్ర విచారణ అవసరమని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులే ఏటీఎంలా మారారా. స్థానికుల ఆరోపణలు మరింత తీవ్రమైనవి. ప్రతి దశకు ఒక రేటు. పునాది వేయాలంటే ఒక లంచం, నిర్మాణం కొనసాగించాలంటే ఇంకో లంచం, ఫిర్యాదు చేస్తే మౌనం కోసం మరొక లంచం. ఇలా రెవెన్యూ అధికారులు కబ్జాదారులకు సేవలందించే ఏటిఎంలా మారిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇది నిర్లక్ష్యం కాదు. వ్యవస్థాగత అవినీతి అని వారు స్పష్టంగా చెబుతున్నారు. కలెక్టర్ స్పందించకపోతే ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి సర్వే నెంబర్ 192పై ప్రత్యేక కమిటీతో విచారణ చేపట్టాలి. ప్రభుత్వ భూముల పూర్తి సరిహద్దుల గుర్తింపు, అక్రమ నిర్మాణాల తొలగింపు, లంచాల్లో భాగస్వాములైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ భూముల రక్షణపై ప్రజలకు ఉన్న నమ్మకం పూర్తిగా కూలిపోతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఈ రోజు జన్వాడ రేపు మరో గ్రామం. అంతిమంగా ప్రభుత్వ భూమి అన్న మాటే మిగలదు అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూమి అంటే ప్రజల ఆస్తి. ఆ ఆస్తిని కాపాడాల్సిన అధికారులే దోపిడీకి దారి తీస్తే అది పాలనా వైఫల్యం మాత్రమే కాదు ప్రజాస్వామ్యానికి మచ్చ.

## టీమ్ వర్క్... బెటర్ రిజల్ట్స్... ఇవే అభివృద్ధి మంత్రం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో వివిధ పెట్టుబడులను 14వ ఎస్ఐపీబీ సమావేశం ఆమోదించింది. 14వ ఎస్ఐపీబీ సమావేశంలో మొత్తంగా 14 సంస్థలకు చెందిన రూ.19,391 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. వీటి ద్వారా 11,753 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. దీంతో ఇప్పటి వరకు రూ.8,74,705 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, 8,35,675 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఎస్ఐపీబీ సమావేశం ప్రారంభం కాగానే మంత్రులు, సీఎస్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025లో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చేలా చేయగలిగామని సీఎంతో చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పని చేశారు. గత ప్రభుత్వ పాలనలో పోయిన బ్రాండ్ ఇమేజ్ రాష్ట్రానికి తిరిగి వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. భారీ పరిశ్రమలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయి. గూగుల్, టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రముఖ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టాయి. ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యత తీసుకోవాలి."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# ఎస్ఐఎస్ఎఫ్ 2026 సైన్స్ ఫేర్ విజయవంతానికి జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి



## కలెక్టర్ పి. ప్రవీణ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
ఈనెల 19 నుండి 23 వరకు సంగారెడ్డి జిల్లాలో నిర్వహించనున్న సౌత్రన్ ఇండియా సైన్స్ ఫెయిర్ఉ2026 ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అధికారులకు సూచించారు. మంగళవారం జూమ్ ద్వారా ఎస్ఐఎస్ఎఫ్ఉ2026 నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశము కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ సైన్స్ ఫేర్ ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షంచి, ఆయా శాఖల అధికారులకు స్పష్టమైన విధులు, బాధ్యతలను అప్పగించారు. ఈ సైన్స్ ఫేర్ సంగారెడ్డి జిల్లా, ఆర్సి పురం మండలం, కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో జనవరి 19 నుండి 23, 2026 వరకు జరగనున్నట్లు తెలిపారు. ఇది దక్షణ భారతదేశంలోని ఆరు రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనే ప్రతిష్ఠాత్మక సైన్స్ ఫేర్ కావడంతో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. సైన్స్ ఫేర్ నిర్వహణలో భాగంగా అదనపు కలెక్టర్ మొత్తం కార్యక్రమ సమన్వయ బాధ్యతలు నిర్వహించనుండగా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు చర్యలు చేపట్టనున్నారు. డీఎంహెచ్ఓ వైద్య, ఆరోగ్య సదుపాయాలు, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని, డీఈఓ సైన్స్ ఫెయిర్ కు సంబంధించిన సంబంధిత అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. డీటీఓ బడ్జెట్ అంశాలను , జిల్లా రవాణా అధికారి విద్యార్థులు, అతిథుల రాకపోకలకు రవాణా సౌకర్యానికి ఏర్పాట్లు చేయాలని,డీపీఆర్ఓ మీడియాతో సమన్వయం చేసుకోవాలని, జిల్లా ఫైర్ ఆఫీసర్ అగ్నిమాపక భద్రత చర్యలకు తగిన చర్యలు తీసుకోవాలని,

**నీటి సరఫరా, పారిశుద్ధ్య ఏర్పాట్లను జీ హెష్ ఎం సి (తెల్లాపూర్ డివిజన్),**

విద్యుత్ నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, వేదిక, కుర్చీలు తదితర మౌలిక వసతులు రోడ్లు, భవనాల శాఖ ఏర్పాటు చేయాలని చెప్పారు. టీ-షర్టు, క్యాప్స్, నోట్‌బుక్స్ వంటి సామగ్రి జీఎండిఐసి అందించడానికి చర్యలు తీసుకోవాలని ఎన్.సి.సి. కమాండింగ్ ఆఫీసర్ ఎన్ సి సి విద్యార్థుల సమన్వయాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల అధికారులు తమకు అప్పగించిన విధులను గడువులోగా పూర్తి చేసి, సైన్స్ ఫేర్‌ను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలి

## ఎంపీడీవో,సృజనసాహిత్య

**మోమిన్ పేట, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
మోమిన్ పేట మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రభుత్వ సంక్షమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సర్పంచ్ పైన ఉందని ఎంపిడిఓ సృజన సాహిత్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు , పంచాయతీ కార్యదర్శుల తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకుసన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఖర్చుల వివరాలను ఈనెల 25 తేదీలోపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు విద్యావంతులు యువకులు అత్యధికంగా ఉన్నారని, కోల్కొందసర్పంచ్ విద్యావంతురాలు, కరణం కీర్తి రామకృష్ణ తెలంగాణసర్పంచుల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎన్నికైనందుకు ఎంపీడీవో అభినందించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పనులను సరైన సమయంలో పూర్తి చేయించాలని. సర్పంచులను ఆదేశించారు. అలాగే చీమల్ దారి ఆదర్శ గ్రామాన్ని అధిగమించి తమ తమ ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుకోవాలని ఎంపీడీవో సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ట్రైనీ కలెక్టర్ పూజ, తాసిల్దార్ రవీందర్, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రారంభం

- **శాశ్వత భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం**
- **పాత తహసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎంఆర్**




**పటాన్చెరు, జనవరి 06(నవజ్యోతి దినపత్రిక):**
సంక్రాంతి పర్వదినం అనంతరం పటాన్చెరు కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేయనున్న పాత తహసిల్దార్ కార్యాలయ భవనాన్ని ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ పరిశీలించారు. శాశ్వత భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఈ భవనంలోనే కార్యాలయం కొనసాగుతుందని ఆయన తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పారు. శాశ్వత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం నిర్మాణానికి సంబంధించి త్వరలోనే భూ కేటాయింపులు జరగనున్నాయని, ప్రస్తుతం స్థల పరిశీలనలు కొనసాగుతున్నాయని తెలిపారు. సుమారు ఐదు ఎకరాల విస్తీర్ణంలో సువిశాల భవనం నిర్మించనున్నట్లు వెల్లడించారు. జనవరి 20వ తేదీ లోపు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సేవలు పూర్తిస్థాయిలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సబ్ రిజిస్ట్రార్ సురేందర్, పంచాయతీరాజ్ డీఈ సురేష్ పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ కోర్టు ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు

**హైదరాబాద్, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
రాజేంద్రనగర్ కోర్ట్ ఓపెనింగ్ కి జస్ట్ గా వచ్చిన హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ న్యాయమూర్తులు జస్టిస్ బట్టా చార్య, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ లక్ష్మణ్ మరియు రంగారెడ్డి జిల్లా జడ్జ్ కర్ణ కుమార్, ఓపెనింగ్ లో భాగంగా ఏ. డీ.జే చార్జ్ తీసుకున్నారు, ఇతర జడ్జిలు కూడా హాజరై కోర్ట్ ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ రమేష్ ఐ.పి.ఎస్ రాజేంద్రనగర్ బారాసోసియేషన్ కోర్టు సభ్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సీనియర్ జర్నలిస్టు క్రాంతికుమార్ మరియు నాన్ స్టాప్ న్యూస్ నైన్ ఎడిటర్ అహమ్మద్ మీడియా ఇన్చార్జి గా హాజరయ్యారు.








# ఎస్సీ, ఎస్టీలపై దాడులను సహించబోము

## ి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
ఎస్సీ, ఎస్టీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న దాడుల విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై తప్పనిసరిగా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. కోహిర్ మండలం సజ్జాపూర్ గ్రామంలో ఇటీవల బ్యాగరి రాములు ఇంటి కూల్చివేత ఘటనపై గత నెలలో బాధిత కుటుంబాన్ని కలిసి సంఘటనపై సమగ్ర విచారణ జరిపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం సజ్జాపూర్ గ్రామానికి విచ్చేసిన కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య, కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ బాధితుడు బ్యాగరి రాములుకు రూ.25,000 పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ బాధితుడికి పరిహారం అందజేయడానికే తాను వచ్చానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల విషయంలో పోలీస్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, బాధితులకు అండగా నిలవకుండా దాడి చేసిన వారి వైపు నిలవడం సరికాదని వ్యాఖ్యానించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని చెడగొట్టే చర్యలను సహించబోమని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుడికి పూర్తి న్యాయం జరిగే వరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, ఆర్డీవో దేవుజా, సాంఘిక సంక్షమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, ఎంపీడీవో, తహసిల్దార్ సుప్రియ, పోలీస్ అధికారులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# నోడల్ అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి బాధ్యతతో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమించబడిన నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ సిద్ధతపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,సంబంధిత నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని, తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని హెచ్చరించారు. నోడల్ అధికారులు మరోసారి తమకు కేటాయించిన బాధ్యతలను పునఃసమీక్షంచుకుని, ఎన్నికల నియమ నిబంధనలను క్షణ్ణంగా చదివి అవగాహన పెంచుకోవాలని, చిన్న తప్పిదం కూడా జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేలా ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత తహసిల్దార్లు పాల్గొన్నారు.

# రంజోల్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**
రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అన్ని విధాలా మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా రంజోల్‌లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ వసతి, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత, విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కమిషన్ చైర్మన్ సూచించారు. విద్యార్థులతో కలిసి కూర్చుని భోజనం చేసి భోజనం నాణ్యంగా ఉందని ప్రశంసించారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా, విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో అవసరమని, విద్యార్థులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని వివరించారు. అలాగే విద్యార్థులందరూ చదువుపై పూర్తి శ్రద్ధ పెట్టి, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. విద్యాలయ ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థుల సంక్షమంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు,ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, సోషల్ వెల్ఫేర్ డీడీ అఖిలేష్ రెడ్డి, రెసిడెన్షియల్ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## జనగామ అమ్మ క్యాంటీన్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రి వద్ద మహా అన్న సమర్పణ కార్యక్రమం

**జనగామ, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

జనగామ జిల్లా ఆసుపత్రి నందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్నదాన సమర్పణ కార్యక్రమం నిర్వహించి ఒకపూట ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. జనగామ జిల్లాలోని మంగళవారం రోజున మామిడాల ఫౌండేషన్ జనగామ అమ్మ ఫౌండేషన్ సంయుక్తంగా మహా అన్న సమర్పణ కార్యక్రమం.మామిడాల శైలజ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా ఏరియా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో స్వచ్ఛంద సంస్థలు ప్రజలు యువత పుట్టినరోజు పెళ్లిరోజు వేడుక సందర్భంగా సందర్భం ఏదైనా కానీ ఆకలితో ఉన్నవారికి మీ మీ గ్రామ స్థాయి పట్టణ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమంలో ప్రజలు యువత ఏకతాటిపై సామాజిక సేవా కార్యక్రమం భాగస్వాములు కావాలని భారతదేశం లో ఆకలి చావులు లేకుండా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో మామిడాల ఫౌండేషన్ అధ్యక్షులు మామిడాల చంద్రశేఖర్ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన మల్యాల హేమ అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి, ఎండి అఫ్రోజు, ఎండి యాకూబ్, కొయ్యడ విశ్వ, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## తెలంగాణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్

- 6 నుంచి 9వ తరగతుల ఖాళీ సీట్లకూ ప్రవేశ పరీక్ష

**పటాన్చెరు/జిన్నారం, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

2026ఉ27 విద్యాసంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. అలాగే 6, 7, 8, 9 తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కూడా ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్సి, ఎస్టి, బిసి , జనరల్ వర్గాల విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జనవరి 21, 2026గా నిర్ణయించారు. 5వ తరగతిలో రిజర్వేషన్ ప్రకారం ూకు 63, బిసి కు 4, ఎస్సి కు 10, ఓసికు 2 సీట్లు కేటాయించగా, ఎ ఈ క్యూ ఉ1 కింద గల సీట్లు కూడా వర్తిస్తాయని తెలిపారు. 6 నుంచి 9 తరగతుల ఖాళీల వివరాలు సంబంధిత పాఠశాల నోటీసు బోర్డుల్లో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 22, 2026న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడుతుంది. పూర్తి వివరాలకు 8333800221 నంబర్‌ను సంప్రదించవచ్చని, అలాగే వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.అర్హతలు కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గురుకుల పాఠశాల జిన్నారం ప్రిన్సిపల్ తెలిపారు.

## రూ.50 వేల లంచం తీసుకుంటూ తహసీల్దార్ ఏసీబీకి పట్టుబాటు

- నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు అరెస్ట్
- వ్యవసాయ భూమి బదిలీ నివేదిక పేరుతో లంచం డిమాండ్
- మధ్యవర్తి సహాయంతో లంచం స్వీకరణ

**కామారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**



కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండల తహసీల్దార్ యార్లగడ్డ శ్రీనివాసరావు లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతినిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఫిర్యాదుధారుడి తండ్రి పేరు మీద ఉన్న వ్యవసాయ భూమిని ఫిర్యాదుధారుడి పేరు మీద బదిలీ చేసేందుకు అనుకూలంగా నివేదిక రాసి పంపేందుకు రూ.50 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.ఈ లంచం మొత్తాన్ని ఒక ప్రయివేటు వ్యక్తి అయిన చిన్నూరి అజయ్ ద్వారా స్వీకరిస్తుండగా తెలంగాణ అవినీతినిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముందస్తు సమాచారంతో పక్కా ప్రణాళిక ప్రకారం వల వేసిన అధికారులు, తహసీల్దార్‌తో పాటు మధ్యవర్తి పాత్రను కూడా బయటపెట్టారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు విధుల్లో పారదర్శకంగా వ్యవహరించాలని, లంచాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఏసీబీ స్పష్టం చేసింది.ప్రజలకు అవినీతినిరోధక శాఖ మరోసారి విజ్ఞప్తి చేసింది. ఏ ప్రభుత్వ సేవకుడు అయినా లంచం అడిగినట్లయితే వెంటనే తెలంగాణ అవినీతినిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాలని కోరింది. అలాగే వాట్సాప్ 9440446106, ఫేస్‌బుక్ (ఴశ్రీఖఅస్త్రుఖ ూజదీ), ఎక్స్ (ఏఴశ్రీఖఅస్త్రుఖూజదీ), వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని అధికారులు భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ తీవ్ర విమర్శలు







- జనగామలో అభినందన సభలో ఘాటు వ్యాఖ్యలు
- సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకత్వంపై నిప్పులు
- రైతులు, మహిళలు, నిరుద్యోగుల అంశాలపై ప్రశ్నల వర్షం

**జనగామ, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి) :**

జనగామ పట్టణంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల అభినందన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రికి పాలనపై అవగాహన లేదని, నీళ్ల అంశాలపై కూడా స్పష్టత లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. గోదావరి, భాక్రా నంగల్ వంటి ప్రాజెక్టులపై అసత్య వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు కనిపించడం లేదని, రైతులు యూరియా కోసం చలిలో లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఎనకటి రోజులు తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై అడ్డగోలుగా మాట్లాడటం తగదని అన్నారు. ఇంటింటికీ నీళ్లు, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌కేనని పేర్కొన్నారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయలేదని కేటీఆర్ విమర్శించారు. ఎకరానికి రైతుబంధు, కౌలుదారులకు సాయం, పంట బోనస్, ప్రభుత్వ ఉద్యోగాల హామీలతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ఈ హామీలకు కారణంగా రాహుల్ గాంధీ ని కేటీఆర్ విమర్శించారు. మహిళలకు ఆర్థిక భద్రత, బతుకమ్మ చీర, బంగారం వంటి హామీలు అమలు చేయలేదని, ప్రజల మధ్య సీఎం ప్రవర్తన కూడా వివాదాస్పదంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.





# సిద్దిపేటలో నూతన సర్పంచులకు, ఉప సర్పంచులకు ఆత్మీయ సన్మానం

- ప్రజల నమ్మకంతో గెలిచిన వారే గ్రామాల నాయకులు
- కేసీఆర్ హయాంలో గ్రామాల సమగ్ర అభివృద్ధి
- కాంగ్రెస్ పాలనపై హరీష్ రావు విమర్శలు





**సిద్దిపేట, జనవరి 6 (నవజ్యోతి ప్రతినిధి):**

సిద్దిపేట నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. సర్పంచ్ ఎన్నికలు గెలవడం ఎంతో ఛాలెంజ్ అని, ప్రజల నమ్మకం పొందిన వారినే గ్రామ ప్రజలు గెలిపించారని ఆయన పేర్కొన్నారు.

నూతన సర్పంచులు, ఉప సర్పంచులకు తన సర్వశక్తులను ఉపయోగించి సహాయ సహకారం అందిస్తానని హరీష్ రావు భరోసా ఇచ్చారు. కేసీఆర్ హయాంలో గ్రామాలను ముత్యంలా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రతి గ్రామానికి ట్రాక్టర్, డంప్ యార్డ్, వైకుంఠధామాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో గ్రామాలను మురికి కుపాల్లుగా మార్చిందని హరీష్ రావు విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశవ్యాప్తంగా అవార్డులు ప్రకటిస్తే తెలంగాణ పేరు గర్వంగా వినిపించేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అవార్డుల ప్రస్తావనే లేకుండా పోయిందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పేరుకుపోయిన చెత్తను తొలగించే బాధ్యత ఇప్పుడు సర్పంచులపై పడిందని చెప్పారు.గ్రామాలకు గతంలో ప్రతి నెలా నిధులు అందించిన కేసీఆర్ విధానాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా గ్రామాలకు తగిన నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గతంలో అభివృద్ధి కొనసాగించామని హరీష్ రావు తెలిపారు.2017కు ముందు సిద్దిపేటలో కేవలం 8 వేల ఎకరాల్లో మాత్రమే వరి సాగు ఉండేదని, నేడు 80 వేల ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని పేర్కొన్నారు. సిద్దిపేటను విద్యాలయాలు, ఆలయాలు, రిజర్వాయర్లకు నిలయంగా మార్చుకున్నామని తెలిపారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు అందరూ కుటుంబంలా కలిసి పనిచేస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని హరీష్ రావు పిలుపునిచ్చారు.





# లింకా బుక్ రికార్డు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

- రిజ్వాన్ పాషా, అడిషనల్ కలెక్టర్లు
- జనగామ జిల్లాకి జాతీయ స్థాయిలో పేరుతెచ్చిన మాస్టర్ అబ్బాస్ కి ప్రముఖుల శు భాకాంక్షలు

**జనగామ, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

జనగామ జిల్లాలో అబ్బాస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు హైదరాబాద్ సరూర్ నగర ఇండోర్ స్టేడియంలో జరిగిన లింకా బుక్ రికార్డులో ప్రదర్శన ఇచ్చి జనగామ జిల్లా నుండి 20 మంది లింకా బుక్ రికార్డు సాధించడం గొప్ప విషయం అని మంగళవారం రోజున జనగామ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు, మాస్టర్ అబ్బాస్ కి, ప్రపంచ రికార్డు సాధించిన బానోత్ రుద్ర, అనూష లకు రిజ్వాన్ పాషా అభినందనలు తెలిపారు. వీరితో పాటు జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్లు పింకేష్ కుమార్ బెన్ షాలోం కూడా విద్యార్థులకు మెడల్స్ వేసి, సర్టిఫైట్స్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వాయిస్ ఫౌండేషన్ అధ్యక్షులు మంగళంపల్లి రాజు, ప్రముఖ కాంట్రాక్టర్ శ్రీహరి, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# 62 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి మందుల పంపిణీ చేసిన డాక్టర్ వినయ్ కుమార్



**మాడుగులపల్లి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, కుక్కడం, చింతలగూడెంలో గ్రామంలో గోపాలమిత్ర, పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 62 గేదెలకు పలు రకాల వ్యాధులని గుర్తించి, వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించారు. 40 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించి, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వూర ప్రసన్న రాబర్ట్, వార్డ్ మెంబర్ ఆవుల వెంకన్న, ప్రాథమిక సహకార గొర్రెల సంఘం అధ్యక్షులు ఉరిబింది శ్రీనివాస్ యాదవ్, నల్గొండ జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జూలకంటి వెంక రెడ్డి, మాడుగులపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ తులసి, జెవివో శ్రీలత, గోపాలమిత్ర సూపర్వైజర్ శివారెడ్డి, గోపాల మిత్రులు నరేందర్, సందీప్, శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది జయమ్మ, రాకేష్, వినోద్, కుక్కడం, చింతలగూడెం గ్రామ రైతులు రైతులు శ్రీకాంత్ రెడ్డి, శివ, నకిరేకంటి సూరయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యూరియా గోదాములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మిర్యాలగూడ, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

మండలంలోని తుంగపహాడ్ గ్రామంలో గల ఎన్.డి.ఆర్ యూరియా గోదామును, ఎన్.డి.సి.ఎం.ఎస్ ఎరువుల దుకాణాన్ని మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, మిర్యాలగూడ సబ్-కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి తనిఖీ చేయడం జరిగింది. స్టాక్ రిజిస్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు యూరియా అందుబాటు లో ఉండే విధంగా స్టాక్ పరిశీలించడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడి, యూరియా యాప్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ఇబ్బందులు వచ్చిన అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, మండల వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఆహారం అందించడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

## లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం

**మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

పేదలకు ఆహారం అందించడమే లయన్స్ లక్ష్యమని డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం అన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆకలి నివారణ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని సాయిరాం కాలనీలో పేదలకు అల్పాహారం అందించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ కోదండరాం హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు ఆహారం అందించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అద్భుతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆకలి నివారణ సేవా కార్యక్రమాన్ని పట్టణంలో వివిధ ప్రాంతాల్లో తొమ్మిది రోజులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నాయకులు పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, పోహార్ తుకారాం, బొమ్మల శంకర్, ముద్దం ప్రసాద్ గౌడ్, మర్రి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప స్వామి నామస్మరణతో పావనమైన అల్లవాడ గ్రామం



## ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి.

**చేవెళ్ల, జనవరి 06 (నవజ్యోతి దినపత్రిక):**

సాయం సంధ్య వేళలో నయన మనోహరంగా సాగిన శ్రీ అయ్యప్ప స్వామి వారి పడిపూజ కార్యక్రమంతో చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామం భక్తిపారవశంతో పునీతమైపోయింది. అల్లావాడ గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి జగదాంబ దంపతులు వారి కుమారుడు హరీశ్వర్ రెడ్డి స్వామి భార్గవి దంపతులు శివారెడ్డి స్వామి దంపతులు నిర్వహించిన పూజా కార్యక్రమాన్ని పూజ్య గురుదేవులు ఉమా శంకర్ రెడ్డి గురుస్వామి కరకమలములచే నిర్వహించారు. సాయంకాల సమయంలో శ్రీ స్వామివారి సందడి పడిపూజ కార్యక్రమం ఎంతో కనుల పండుగ కొనసాగింది ఈ సందర్భంగా ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ మండల కాలం పాటు స్వామివారి దీక్ష తీసుకున్న ప్రతి భక్తుడు తన ఇల్లు వదిలి తల్లిదండ్రులను వదిలి భార్య బిడ్డలను వదిలి దీక్షలో ఉన్న స్వాములతో కలిసి ఒక సన్నిధానం ఏర్పాటు చేసుకుని ఆ సన్నిధానంలో మండల కాలం పాటు దీక్ష పూర్తి చేసుకుని స్వామివారి దివ్యదర్శనార్థమై బయలుదేరుతారని శ్రీ స్వామి వారి దీక్షలు సన్నిధానం అనే పదానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నదని ఇల్లు విడిచి సన్నిధానంలో అడుగుపెట్టిన మనం ఆ రోజు నుంచి మండల కాలం పాటు దీక్ష లో ఉన్న సమయాన్ని శ్రీ స్వామివారి సేవకే అంకితం చేస్తామని భావన మన పనులను కొంత పక్కనపెట్టి ఎక్కువ సమయం శ్రీ స్వామి వారి నామస్మరణలో స్వామివారి పూజా భజన కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఇల్లు విడిచి సన్నిధానం ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని ఆ సన్నిధానంలో ఉన్న గురుస్వామి చెప్పే నియమనిష్టలు వ్రత విధానాలను తప్పనిసరిగా ఆచరిస్తూ గురువుని దైవంగా పూజించే మంచి ఆచారం శ్రీ అయ్యప్ప స్వామి వారి దీక్షతో మనకు లభిస్తుంది. కానీ ఈ రోజుల్లో ఇల్లు విడిచి సన్నిధానం ఏర్పాటు చేసుకుని స్వామి వారి దీక్ష స్వీకరిస్తున్న ఎంతోమంది స్వాములు తమ దీక్షకాలంలో స్వామివారి సేవలో కాకుండా స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొనకుండా సన్నిధానాల్లోను ఆలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో బిక్ష స్వీకరిస్తూ శ్రీ స్వామివారి పూజా కార్యక్రమాల్లో పాల్గొనకుండా తిరుగుతున్నారని ఇది శ్రీ స్వామివారి దీక్ష నియమాలకు పూర్తి విరుద్ధమని ఈ విధంగా దీక్ష చేసే కన్నా శ్రీ స్వామి వారి దీక్ష తీసుకోకపోవడం ఎంతో ఉత్తమమని ప్రతి సన్నిధానంలోను ఉండే గురుస్వాములు తప్పనిసరిగా తమ సన్నిధానం స్వాములందరినీ ఎక్కడ ఏ పూజా కార్యక్రమం జరిగిన తప్పనిసరిగా వీలైనంత మందిని తీసుకొని వెళ్లే బాధ్యతను గురుస్వాములు తీసుకోవాలని ఇలా అయితేనే పూజా కార్యక్రమాలు నిర్వహించే స్వాములకు ఆనందం కలిగించిన వారమవుతామని అలాకాకుండా పూజా కార్యక్రమాలు నిర్వహించే స్వాముల పూజలలో స్వాములు లేకుండా ఉంటే ఆ పూజా కార్యక్రమం నిర్వహించిన స్వామికి బాధ కలిగించిన వారమవుతామని పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించేది కేవలం దీక్షలో ఉన్న స్వాముల కోసమే అనే విషయాన్ని ప్రతి ఒక్క స్వామి గ్రహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఉమా శంకర్ రెడ్డి గురు స్వామి తెలియజేశారు.

*మరి ఈరోజు అల్లవాడ గ్రామంలో హరీశ్వర్ రెడ్డి గురుస్వామి, శివారెడ్డి స్వామి నిర్వహించిన ఈ పూజా కార్యక్రమంలో అల్లవాడ గ్రామం భక్తి పరవశంలో పులకరించిపోయిందని ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించిన స్వాముల కుటుంబాల అందరి పైన శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అదేవిధంగా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి స్వామి వారి పైన వారి కుటుంబాల పైన శ్రీ హరిహరపుత్రుడైన అయ్యప్ప స్వామి వారి చాలని దీవెనలు నిరంతరం ప్రసరించాలని ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి వారిని వేడుకున్నారు.*

ఈ పూజా కార్యక్రమంలో గుండాల సన్నిధానం గురుస్వాములు శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి, రాఘవేందర్ రెడ్డి గురుస్వామి, మణికంఠ రెడ్డి గురుస్వామి, శివ గురు స్వామి, కందవాడ మన గురు స్వామి సన్నిధానం గురు స్వాములు రవీందర్ రెడ్డి గురుస్వామి, పురుషోత్తం రెడ్డి, మాణిక్య రెడ్డి గురుస్వామి, కార్తిక్ గంటా స్వామి, రాఘవేందర్ రెడ్డి కన్నస్వామి, మల్లారెడ్డి కన్నీ స్వామి, చిద్విలాస్ రెడ్డి కన్నె స్వామి, గుండాల సన్నిధానం గురు స్వాములు, స్వాములు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలి

## బీజేపీ మండల అధ్యక్షులు పెదమాం భరత్

**వేములపల్లి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

వేములపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో, మండల తహసిల్దార్ హేమలత, మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ లకు, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేరుగా యూరియా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమాం భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చిర్ర సాంబమూర్తి యాదవ్ లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల, రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ఎప్పుడూ లేని విధంగా యూరియా కొరత తీవ్రంగా, గత రెండు సంవత్సరాల నుంచి ఏర్పడిందని, ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సమానంగా యూరియా పంపిస్తున్న, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో యూరియా పక్కదారి పడుతుందని, నూతనంగా తీసుకొచ్చిన ఆన్లైన్ విధానం వల్ల కౌలు రైతులు, పట్టా భూమి లేని రైతులు, నిరక్షరాసులు, మహిళా రైతులు ఎంతో మంది ఇబ్బందులకు గురవుతున్నారని, ఆన్లైన్ విధానం వల్ల ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అవసపడుతున్నారని, తక్షణమే ఆన్లైన్ విధానం తొలగించి పాత విధానం ప్రకారం రైతులకు యూరియా అందించడం వలన, అక్రమాలకు గురికాకుండా మండలంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ కేంద్రాలకు, ఫర్టిలైజర్ షాపులకు యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవ్వాజీ సత్యనారాయణ యాదవ్, పెదమాం వెంకన్న, బిజెపి వార్డు సభ్యులు పగిడిపల్లి సోమయ్య, బిజెపి సీనియర్ నాయకులు బొల్లెద్దు లవయ్య, మండల పార్టీ నాయకులు ఈట మహేష్, పెదమాం వెంకటేశ్వర్లు, ఇరుగుదిండ్ల నరేష్, పేరం విలేకర్, నిమ్మనగోటి మహేష్, సతీష్, శివ, రమేష్ లు పాల్గొన్నారు.



# గని కార్మికులకు రూ.25 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలి

## ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి ట్టి శంకర్ రావు

**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



సింగరేణి అధికారులకు మాదిరిగానే బొగ్గుగానే కార్మికులకు కూడా బేషరతుగా రూ. 25 లక్షల గ్రాట్యూటీ చెల్లించాలని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకరరావు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు.ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆదేశాల మేరకు ఎన్సిడబ్ల్యూఏ కార్మికులు, ఉద్యోగులకు ఆర్థిక లాభం చేకూర్చాలనే సదుద్దేశంతో ఐఎన్టియుసి జాతీయ స్థాయిలో కృషి చేస్తోందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 25 లక్షల గ్రాట్యూటీకి కనీసం 50శాతం డిఏ ఉండాలి అనే షరతుతో కోల్ ఇండియా సంస్థ సర్క్యులర్ విడుదల చేసిందని పేర్కొన్నారు. ఈ లెక్కన, ఎన్సిడబ్ల్యూఏ కార్మికులకు ఐదు సంవత్సరాల వేతన ఒప్పంద కాలంలో కేవలం 23.1శాతం డిఏ మాత్రమే ఉండటం వల్ల ఈ గ్రాట్యూటీ ప్రయోజనం వారికి వర్తించడం లేదని తెలిపారు. కానీ ఎగ్జిక్యూటివ్ అధికారులకు పది సంవత్సరాల పే రివిజన్ కారణంగా ఇప్పటి వరకు 9 సంవత్సరాల్లో 51.3శాతం డిఏ పెరిగినట్లు వెల్లడించారు. అందువల్ల వారికి ఈ నెల నుండి డిసెంబర్ 2026 వరకు ₹25 లక్షల గ్రాట్యూటీ వర్తిస్తుందని వివరించారు. గతంలో ఎప్పుడూ గ్రాట్యూటీ సీలింగ్‌ను డిఏతో లింక్ చేయలేదని పేర్కొన్నారు. ఈసారి మాత్రం కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా డిఏతో లింక్ చేసిందని విమర్శించారు. ఎక్కువ సంఖ్యలో కార్మికులకు ఈ ప్రయోజనం దక్కకుండా రూ.25 లక్షల గ్రాట్యూటీ సీలింగ్‌ను పెంచిందని, దీనిని ఐఎన్టియుసి యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పేర్కొన్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

**జనగామ, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

జనగామ జిల్లాఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ బైకాని రమా బాలరాజు యాదవ్, భూక్యా దనూష్ ,భూక్యా జూంలాల్ నాయక్,ఉప సర్పంచ్ నాగపురి కిషన్ గౌడ్ ఆధ్వర్యంలో కోత్తతండా కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచ్ మంగళవారం రోజున ,కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుమారుడు మ్యుర విద్యాసాగర్, ఎండి కలీల్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మమిడాల తిరుపతి,ముందగాన్ల రవి జనగామ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మూడవత్ భాస్కర్ ,పంగ కిరణ్, భూక్యా చిరంజీవి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చటంసాధన కమిటి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సొమారపు రవి

**మోమిన్ పేట, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



మోమిన్ పేట మండల కేంద్రానికి చెందిన సోమారపు రవిని తెలంగాణ రాష్ట్రసమాచార హక్కు చట్టం సంయుక్త కార్యదర్శి గా మోమిన్ పేట మండల కేంద్రానికి చెందిన సోమారపు రవిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ఫౌండర్ చైర్మన్ చంటి ముదిరాజ్ ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన పత్రాన్ని రవికి అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజా సమస్యలపై సమాచారం తెలుసుకునేందుకు సమాచారం హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సమాచార హక్కు చట్టం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గా నన్ను ఎంపిక చేసినందుకు. వారు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కృతజ్ఞతా భావంతో పనిచేస్తానని తెలిపారు.



# రోడ్డు భద్రత జాగ్రత్తలు అందరి బాధ్యత

## సివిల్ జడ్జి నాగేశ్వర్

**జగిత్యాల జిల్లా బ్యూరో (నవ జ్యోతి దినపత్రిక):**

రోడ్డు భద్రత అనేది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. మంగళవారం ఆయన మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రోడ్డు సురక్ష అభియాన్ 2026 కార్యాచరణ కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించేలా న్యాయవాదులు కూడా ప్రజల్ని చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, ఏపీపి జి. ప్రణయ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ మరియు న్యాయవాదులతో కలసి కోర్టు ఆవరణలో పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్, లోక్ అదాలత్ సభ్యులు వడ్డేపల్లి శ్రీనివాసన్, జేడి సుధాకర్, మీడియాషన్ కో ఆర్డినేటర్లు ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, మహిళా న్యాయవాదులు కాజీపేట స్రవంతి, ఒజ్జెల శ్రీలేఖ, లొకిని హరి చందన మరియు బార్ సభ్యులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో తన మేజిక్ తో అలరిస్తున్న జాదూగర్ సికందర్

**ఖమ్మం, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



అంతర్జాతీయ జాతీయ గడించిన, మెజీషియన్ జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో భక్త రామదాసు కళాక్షత్రంలో, నూతన సంవత్సరం ప్రారంభం నుండి ఖమ్మం ప్రజలకు అలరిస్తోంది. హాస్యం, వినోదం, విజ్ఞానం, ఉత్కంఠం తో ,రోజుకు రెండు, ఆదివారం 3 షోలతో జాదూగర్ సికందర్ మేజిక్ మంత్ర ముగ్ధ లు గా తీర్చి దిద్దుతోంది. మొత్తం 72 అంశాలపై సాగే ప్రదర్శన అందరినీ, కట్టిపడేస్తుంది. సమ్మోహనః ట్రిక్ తో పాటు, ఒక మహిళా తల వేరు చేసి, మళ్ళీ అతికించడం, మూసి ఉంచినా ఒక చిన్న పెట్టేనుండి అదృశ్యం మై, ప్రేక్షకుల మధ్యలో ప్రత్యక్ష మవ్వడం వంటి ట్రిక్కులు సంభ్రమాచార్యులకు గురిచేస్తుంది. ఈనెల 18వ తేదీ వరకు జాదూగర్ సికందర్ మ్యాజిక్ షో ఖమ్మం ప్రజలకు అందుబాటులో ఉండనున్నది. ఈ మేరకు మ్యాజిక్ షో ఆర్గనైజర్ సయ్యద్ అబ్దుల్ కరీం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులు, పోలీస్ మరియు రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలను సత్వరంగాపరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య అధికారులను ఆదేశించారు. జాప్యం చేసినట్లు దృష్టికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. మంగళవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద వివిధ శాఖల ద్వారా వెచ్చిస్తున్న నిధులు, తదితర అంశాలపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పేదలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని, ఎస్సీ, ఎస్టీల సమస్యల పట్ల మానవతా దృక్పథంతో పనిచేయాలనిసూచించారు. పదోన్నతుల్లో, రోస్టర్ అమలులో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరిగితే సహించబోమని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ భూముల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన పేదలకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అట్రాసిటీ కేసులలో బాధితులకు చెల్లించాల్సిన పెండింగ్ నిధుల కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని, అలాగే కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రోత్సాహకం, అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద కావలసిన నిధులకు ప్రతిపాదనలు పంపితే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.**

ఎన్ఆర్ఈజీఎస్ కింద ప్రతి గ్రామంలో అంగన్వాడీ , గ్రామ పంచాయితీ భవనాలు, గోదాము, మహిళా భవనము, పాఠశాల కాంపౌండ్ నిర్మాణాలకు తక్షణమే మంజూరులు పొందాలని సూచించారు. జిల్లాలో నిధులు అందుబాటులో ఉన్నందున మంజూరులు తీసుకో వలసిన బాధ్యత ఎంపీడీవోలదని పేర్కొన్నారు. అనంతరం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామానికి చెందిన పది మంది ఎస్సీ రైతులకు డ్రాఫ్ట్ పాస్‌బుక్‌లను అందజేశారు. పలువురు ఎస్సీ, ఎస్టీలు తమ సమస్యలపై అందజేసిన ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, అదనపు ఎస్పీ రఘునందన్ రావు, సాంఘిక సంక్షమ శాఖ డీడీ అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, డీఎస్పీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.





# యద్రవరం ఆలయ నిర్మాణానికి రూ.లక్ష

**బి.సుదర్శన్**

**మేడ్చల్, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

సూర్యపేట జిల్లా కోదాడ మండలం యద్రవరం గ్రామంలో స్వయంభూగా వెలసిన బాల ఉగ్రనర్సింహాస్వామి క్షత్రాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుదర్శన్ అన్నారు. అలాంటి పుణ్యక్షత్రమైన బాల ఉగ్రనర్సింహా స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నానని తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా గుడి నిర్మాణంలో తన వంతు సహాయంగా రూ. 1,00000 ను విరాళంగా అందజేయడం జరిగిందని చెప్పారు. అదేవిదంగా పండు స్వామి నిర్మిస్తున్న మఠం కు 15 వేల విరాళం అందజేయడం జరిగిందన్నారు. ప్రసిద్ధ పుణ్య క్షత్రంగా పూజలందుకుంటున్న యద్రవరం లో వెలసిన బాల ఉగ్ర నర్సింహాస్వామి ఓ బాలుడి రూపంలో వచ్చి బాల ఉగ్ర నర్సింహాస్వామి అని చెప్పి చెరువుకట్ట వద్ద దుళ్లగుట్టను తొవ్వితే ఆనవాలు కనిపిస్తాయని చెప్పి తవ్వితే స్వామివారు ప్రత్యక్షమయ్యారని పండు స్వామి తెలిపారని అన్నారు. భక్తులు వేల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటున్నారని, కోరిన కోరికలు నెరవేర్చే స్వామి గా భక్తులు నమ్ముతారన్నారు. అలాంటి ప్రసిద్ధి చెందిన పుణ్యక్షత్రం ను దర్శించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అలాంటి పుణ్యక్షత్రాన్ని ప్రతిఒక్కరు దర్శించుకోవాలని పిలుపునిచ్చారు.





# లక్ష్యంతో చదవండి... జిల్లా కలెక్టర్ ప్రవీణ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

విద్యార్థులు లక్ష్యంతో, ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య అన్నారు. మంగళవారం జిన్నారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతులు పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. సిలబస్ పూర్తి అయిందా, ప్రాక్టికల్స్ ఎప్పుడు ప్రారంభమవుతున్నాయి, హాల్ టికెట్లు వచ్చాయా, పరీక్ష కేంద్రాల వివరాలు తెలుసుకున్నారా అంటూ ఆరా తీశారు.ఇంటర్ సెకండియర్ విద్యార్థులు ఎంసెట్, నీట్ తదితర పోటీ పరీక్షలకు ఎంతమంది సిద్ధమవుతున్నారో, ఏ పరీక్షలు రాయాలనుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. సెకండ్ ఇయర్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించి మంచి కళాశాలల్లో సీట్లు పొందేలా కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ నుంచే సరైన ప్రణాళికతో చదువును ప్రారంభించాలని ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సూచించారు.మీ ్రియర్ మొత్తం ఇంటర్ చదువుతోనే నిర్ణయమవుతుంది. క్రమశిక్షణతో, లక్ష్యంతో చదివితే తప్పకుండా విజయం మీ సొంతమవుతుందని కలెక్టర్ విద్యార్థులకు హితవు చేశారు. అనంతరం కస్తూర్బా బాలిక విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పలు తరగతులను కలియతిరిగి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి సిలబస్ పురోగతి, ప్రతిరోజూ జరుగుతున్న ప్రత్యేక తరగతులు, బోధిస్తున్న సబ్జెక్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. భోజన నాణ్యతపై అడగగా విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇతర సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పదో తరగతి విద్యార్థులు జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా లక్ష్యంతో చదవాలని కలెక్టర్ సూచించారు.ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి అంటూ విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, లెక్చరర్లు, కస్తూర్బా బాలిక విద్యాలయ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పొలిటికల్ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కోరారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ సహకరించాలని కోరారు.ఎన్నికల సంఘం గైడ్లైన్స్ మేరకు జిల్లాలోని 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు సంబంధించి ముసాయిదా ఓటర్ జాబితాను (డ్రాఫ్ట్ రోల్స్) ఈ నెల 1వ తేదీన విడుదల చేసామని తెలిపారు. అట్టి జాబితాలను సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్లు తమ పేర్లు చిరునామాలు తదితర వివరాలు ఓటర్ జాబితాలో పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ్లయిమ్స్ ఉన్నట్లయితే ఈనెల 5వ తేదీలోపు ఆయా మున్సిపల్ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించడం జరిగిందన్నారు. ఓటర్ల తుది జాబితా ఈనెల 10వ తేదీన ప్రకటించనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఓటర్ జాబితాలను తుది జాబితా ప్రచురణకు ముందే పరిశీలించుకోవాలని సూచించారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ సూచనలు, సందేహాలను వ్యక్తం చేయగా, వాటిని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మాధురి, పాండు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జగన్, ఉమారాణి, డేవిడ్, జయరాజ్, షేక్ తహర్ పాషా, బందన్న గౌడ్, మహబూబ్ ఖాన్, శ్రీనివాస్, నజీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ని కలసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేందుకు ఎమ్మెల్యే జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్లు ఎస్పీ ని సన్మానించారు. నియోజకవర్గంలో పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించడపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి గొడవలు లేకుండా నిర్వహించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ఆర్. వెంకటేశ్వర్లు ఉన్నారు.



## అక్రమ నిర్మాణాల కూల్చివేత

**పటాన్చెరు (గడ్డపోతారం)జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

జిన్నారం తహసీల్దార్ ఆదేశాల మేరకు గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని అల్లినగర్ గ్రామంలో ప్రభుత్వ భూమిపై అక్రమంగా నిర్మించిన భీష్మెట్లను జిన్నారం రెవిన్యూ అధికారులు కూల్చివేశారు. అల్లినగర్ గ్రామంలోని సర్వే నెంబరు 27కు చెందిన ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించి భీష్మెట్లు నిర్మించగా, దీనిపై ఫిర్యాదులు అందడంతో రెవెన్యూ అధికారులు పరిశీలన చేపట్టారు. అక్రమ నిర్మాణాలుగా నిర్ధారణ కావడంతో తహసీల్దార్ ఆదేశాల ప్రకారం కూల్చివేత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, భవిష్యత్తులోనూ ఇలాంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కూల్చివేత కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## స్మశాన వాటిక స్థలం అక్రమణ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

అందోల్ మండలం చందం పేట గ్రామం సర్వే నెంబర్ 692 లో ఉన్న దళిత కుటుంబం ల కు చెందిన స్మశాన వాటిక స్థలం అక్రమ మించి బొంద లు సైతం తొలగగిస్తూ దళిత కుటుంబ లకు చెందిన స్మశాన వాటిక స్థలానికి వెళ్లే దారిని సైతం మూసి వేస్తూ దళిత కుటుంబ లకు చెందిన స్మశాన వాటిక స్థలం ఆక్రమించి పంట పొలాలు చేసుకుంటున్న వారి పై చర్యలు తీసుకోని స్మశాన వాటిక స్థలం కాపాడాలని కోరుతూ తెలంగాణా ఎస్ సి ఎస్ టీ కమిషన్ చైర్మన్ కి వినతిపత్రం ఇచ్చిన అందోల్ మండలం చందం పేట గ్రామం దళిత కుటుంబ ల ప్రజలు మేకల మల్లేశం, మహేందర్, బాలేషా, రాములు, కిష్టమ్మ, పద్మ, శిరీషా, విజయ కుమారి, మచ్చేందర్ సాయి కుమార్ అనిల్ కుమార్ రామస్వామి తదితరులు ఇట్టి కార్యక్రమంలో ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ శ్రీ గురు గంగాధర స్వామి భవ్య మందిర ముఖ ద్వారం ప్రతిష్టాపన

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట (మం) తంగేడుపల్లి గ్రామ శివారులో కొలువైన శ్రీ శ్రీ శ్రీ గురు గంగాధర ఆశ్రమం, శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం నందు శ్రీ శ్రీ శివయోగి శివచర్య స్వామి ఆధ్వర్యంలో 2026 జనవరి 8 న శ్రీ శ్రీ గురు గంగాధర మహా స్వామి యొక్క జన్మదినోత్సవ కార్యక్రమం తో పాటు పూజ్య శ్రీ శ్రీ గురు గంగాధర స్వామి భవ్య మందిర నిర్మాణంలో భాగంగా మందిర ముఖ ద్వారం ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుంది కావున సాద్భక్తులు, భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని పూజ శ్రీ అప్ప ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని, అనంతరం వీరశైవ సభ్యులు ,గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు సన్మాన కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ 108 శివయోగి శివచార్య మహాస్వామి తెలిపారు.



# గీతంను సందర్శించిన డీపీవీ విద్యార్థులు

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఐఐటీ హైదరాబాదు ప్రాంగణంలోని డీపీవీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ఒక ఆసక్తికరమైన ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించింది. వాస్తుశిల్పం, డిజైన్ ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానదాయన పరిచయాన్ని అందించింది. పాఠశాల విద్యా విజ్ఞాన కార్యక్రమాలలో భాగంగా, డీపీవీలోని 10, 11, 12 తరగతులకు చెందిన 58 మంది విద్యార్థులు, మరో ముగ్గురు అధ్యాపకులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్శనలో భాగంగా, పలు ముఖాముఖి కార్యక్రమాలు, ఎగ్జిబిషన్లు, విద్యార్థులు చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఇవి గీతంలోని విద్యా వాతావరణం, సృజనాత్మక సంస్కృతిని వెల్లడించాయి. స్టూడియో ఆధారిత అభ్యాసం, డిజైన్ ఆలోచన, అంతర్ విభాగ విధానాలతో సహా ఆర్కిటెక్చరల్ విద్య యొక్క ప్రధాన అంశాలను ఆర్కిటెక్చర్ అధ్యాపకులు, విద్యార్థి రాయబారులు పరిచయం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. శ్రుతి గాల్లి నిర్వహించిన మందాల కార్యశాల ఈ పర్యటనకే తలమానికంగా నిలిచింది. లయబద్ధమైన సంగీతం నేపథ్యంలో స్టూడియో వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యశాల విద్యార్థులను నమూనా తయారీ, కూర్పు, దృశ్య వ్యక్తీకరణను అన్వేషించేలా ప్రోత్సహించింది. అదే సమయంలో అవగాహన, సృజనాత్మక వాతావరణాన్ని కూడా పెంపొందించింది. అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆర్. స్నిగ్ధా రాయ్, ఆర్. శృతి గాల్లి, విద్యార్థి రాయబారులు మౌన్య, వేదాంశ్ ఫెయిత్, అరిత్ర తదితరులు డీపీవీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్కిటెక్చర్ లో ్రీర్ అవకాశాలు, ప్రాంగణ జీవితం, సమస్యల పరిష్కారంలో సృజనాత్మకత యొక్క ప్రాముఖ్యతకు సంబంధించిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. గీతం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తీరు, ముఖాముఖి సంభాషణలను డీపీవీ బృందం ప్రశంసించింది. ఆర్కిటెక్చర్, డిజైన్ లో ్రీర్ అవకాశాలను అన్వేషించడానికి ఈ పర్యటన ప్రేరణను ఇచ్చినట్టు వారు అభిప్రాయపడ్డారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

### సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి : జగ్గారెడ్డి

**సంగారెడ్డి, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరాలని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగుతుందని, మరో ఐదేళ్లు కూడా అధికారంలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కృషి చేస్తున్నారని తెలిపారు. వార్డుల వారీగా అభ్యర్థులను స్థానిక నాయకులు, కార్యకర్తలే నిర్ణయించుకోవాలని, రిజర్వేషన్లకు అనుగుణంగా ఎంపిక చేయాలని సూచించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన వారు, ఓడిన వారు అందరూ పూర్తి బాధ్యతతో పార్టీ కోసం పనిచేయాలని జగ్గారెడ్డి అన్నారు. పదేళ్లుగా పార్టీలో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని, ఇటీవల పార్టీలో చేరిన వారికి రెండో ప్రాధాన్యత మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి కౌన్సిలర్ టికెట్లు ఇవ్వబోమని తేల్చిచెప్పారు. తాను మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి రానని, ఎవరూ తనను పిలవొద్దని తెలిపారు. ప్రచార బాధ్యతలను స్థానిక నాయకులే భుజాన వేసుకుని, ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు వివరించి ఓట్లు అడగాలని సూచించారు. అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కూన సంతోష్, వైస్ చైర్మన్ అభ్యర్థిగా షఫీ హఫీజ్ ఉంటారని ప్రకటించారు. ఎస్సీ రిజర్వేషన్ అమలైతే మహేష్ లాల్ చైర్మన్‌గా ఉంటారని తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీకి సిడిసి చైర్మన్‌గా రామ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జిలుగా ఆంజనేయులు, వాసిం భాయ్ వ్యవహరిస్తారని, ఎస్సీ రిజర్వేషన్ అయితే చిరు చైర్మన్ అభ్యర్థిగా ఉంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా ఖరారు చేసిన వారిని ఓడించేందుకు ప్రయత్నిస్తే ఎన్నికల సమయమని చూడకుండా సస్పెండ్ చేస్తామని జగ్గారెడ్డి హెచ్చరించారు.

## హౌసింగ్ డి ఈ, ఎంపీడీవోను కలిసి సన్మానించిన గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్

**మోమిన్ పేట, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

మోమినిపేట మండల పరిధిలోని నూతన సర్పంచిగా ఎన్నికైన కావలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజుల రమేష్ ముదిరాజ్ లు సోమవారం మండల కేంద్రంలో సర్పంచ్ ఉపసర్పంచ్ కార్యదర్శుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్థానిక ఎంపీడీవో సృజన సాహిత్యను, ట్రైనీ కలెక్టర్ పూజ,తాసిల్దార్ రవీందర్ ను, డిప్యూటీ తాసిల్దార్ రవీందర్ దత్తును హౌసింగ్ డి ఈ ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం వారు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా నిలవాలని వారు సూచించారు అందుకు తమ యొక్క సహాయ సహకారాలు అందిస్తానని వారు అన్నారు.





## ఎల్లమ్మ తల్లి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలి

### ఉ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**పటాన్చెరు(గుమ్మడిదల), జనవరి 6(నవజ్యోతి దినపత్రిక):**

ఎల్లమ్మ తల్లి కృపతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆనందంగా జీవించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షంచారు. జిన్నారం మున్సిపల్ పరిధిలో మంద సంతోష్ఉరమేష్ దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ గౌడ్, సత్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, గణేష్ అప్ప, సూర్యనారాయణ, చంద్రశేఖర్, కరుణాకర్ గౌడ్, బ్రహ్మేందర్ గౌడ్, నర్సింగరావు, నిఖిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో బిఆర్ఎస్ నాయకుడు తుడుం రాజు

**అందోల్, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**



అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటానని ఆశీర్వదిస్తే అభివృద్ధికై ప్రజల కష్టాలు తీరుస్తానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒకే పార్టీ ఒకే జెండా ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్నానని ఆయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 5వ వార్డ్ కౌన్సిలర్ బరిలో నేను ఉంటానని తుడుం రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రజాసేవకై ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలకు సేవలు అందించాలనే సంకల్పం

### ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా.. తుడుము అశోక్

**అందోల్, జనవరి 6 (నవజ్యోతి దినపత్రిక):**

ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల సమరంమొదలైంది. 5వ వార్డు కౌన్సిలర్ నేను పోటీ చేస్తున్నానని ప్రజల సమస్య లు తీర్చడానికి మీ ముందు ఉంటానని నా జీవితాన్నే ప్రజాసేవకి అంకితం చేస్తానని ఒక పట్టుదలతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తన సొంత ఊరికి వచ్చాడు. అంటే నా ఊరు బాగుండాలని ఒక సంకల్పంతో వచ్చాను అని తుడుం అశోక్ అన్నాడు. ఈసారి 5వ వార్డ్ కౌన్సిలర్ గా బరిలో దిగుతున్నాను. మాట నిలబెట్టుకోవడమే కాకుండా నా వార్డు ప్రజలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు తీసుకపోతానని తుడుం అశోక్ అన్నారు.





# ప్రభాస్ ఒక్క రోజు భోజనం ఖర్చు ఎంతో తెలుసా..?

దివంగత రెబల్ స్టార్ కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి తమ కుటుంబానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలను ఇటీవల ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ముఖ్యంగా కృష్ణంరాజు, ప్రభాస్ ఆహారపు అలవాట్లు, వారి మధ్య అనుబంధం, కృష్ణంరాజు గొప్ప వ్యక్తిత్వం గురించి ఆమె వివరించారు. ప్రభాస్ కోసం షూటింగ్‌లకు ప్రత్యేకంగా పెద్ద క్యారియర్‌లలో ఇంటి వంటకాలను పంపేవారమని శ్యామలాదేవి తెలిపారు. కృష్ణంరాజు గారికి, ప్రభాస్ ఇద్దరికీ పులస చేపల పులుసు అంటే అమితమైన ఇష్టమని, ఇది వారికి పూర్వీకుల నుంచి వచ్చిన అలవాటు అని చెప్పారు. పులస దొరికితే వెంటనే ఇంటికి వచ్చేయాల్సిందేనని, ప్రభాస్ డైట్‌లో ఉన్నప్పటికీ పులస పులుసు కోసం చీట్ డే తీసుకునేవారని ఆమె నవ్వుతూ గుర్తు చేసుకున్నారు. అయితే ప్రభాస్ ఓ సందర్భంలో ఫేవరెట్ డిష్ ఎప్పటికప్పుడు మారిపోతుందని చెప్పారు. బిర్యానీ, రొయ్యల కూర, అలాగే పులావ్, రసం, చేపల పులుసు కలిపి తినే కాంబినేషన్‌ను కృష్ణంరాజు బాగా ఇష్టపడేవారని, అతిథులకు స్వయంగా వడ్డించేవారని శ్యామలాదేవి పేర్కొన్నారు. కృష్ణంరాజు అతిథి మర్యాదలకు ప్రసిద్ధి అని, స్నేహితులు లండన్ నుంచి వచ్చినా వారి ఇష్టాలను అడిగి మరీ వంటలు చేయించి, స్వయంగా వడ్డించేవారని చెప్పారు. శ్యామలాదేవి తమ వివాహ బంధం గురించి మాట్లాడుతూ, కృష్ణంరాజు తనకు మొదటిసారి కొనిచ్చిన రెండు చీరలను ఇప్పటికీ జాగ్రత్తగా దాచుకున్నానని అన్నారు. ప్రభాస్, కృష్ణంరాజు మధ్య ఉన్న బలమైన బంధం గురించి కూడా ఆమె మాట్లాడారు. ప్రభాస్ పెదనాన్నను చూడటానికి వచ్చే ముందు రెండు గంటల ముందు ఫోన్ చేసి, ఎక్కువ సేపు కూర్చుంటానని చెప్పేవారని శ్యామలాదేవి వివరించారు. కృష్ణంరాజు మరణానంతరం కుటుంబం తీవ్ర నిరాశలోకి వెళ్ళినప్పుడు, ప్రభాస్ వారికి ఎంతో అండగా నిలిచారని ఆమె గుర్తు చేసుకున్నారు. "పెదనాన్న ఎక్కడికీ వెళ్ళలేదు, సంపూర్ణమైన జీవితం అనుభవించి మన దగ్గరే ఉన్నారు. మీరు బాధపడితే ఎవ్వరూ మీ దగ్గరకు రారు. మీరు పెదనాన్న ఉన్నట్టుగా అందరికీ కనిపించాలి" అని ప్రభాస్ తనకు ధైర్యం చెప్పాడని శ్యామలాదేవి తెలిపారు. కృష్ణంరాజు సినీ, రాజకీయ జీవితాలను సమర్థవంతంగా బ్యాలెన్స్ చేసుకున్నారని, ఇప్పటికీ ఇరు రంగాల ప్రముఖులు తమ కుటుంబానికి ఎంతో గౌరవం ఇస్తున్నారని శ్యామలాదేవి సంతోషం వ్యక్తం చేశారు. కనిపించిన మనిషి ఎవరైనా సరే.. వారికి భోజనం పెట్టడం ప్రభాస్ స్టైల్. అలా అని ఒకటి అరా వంటకాలు కాదు.. పేర్లు చెప్పడానికే పావు గంట పట్టేలా ప్రభాస్ వారికి భోజనాలు పంపిస్తాడు. అంతేకాదు.. ప్రభాస్ షూటింగ్ సెట్ లో ఉన్నా ఒక్కడే తినడు. చుట్టూ ఉన్న 10, 20 మందితో కలిసి భోజనం చేస్తాడు. ఇంకొన్నిసార్లు అయితే సెట్ లో ఉన్నవాళ్లందరికీ కూడా ప్రభాస్ ఇంటి నుంచి భోజనాలు వస్తుంటాయి. ఆయన భోజనం ఎలా పెడతారో ఇప్పటికే ఎంతో మంది సెలబ్రిటీలు చెప్పారు. అందుకే ప్రభాస్ కోసం స్పెషల్ కుకింగ్ టీం ఉందని వినికిడి. వీళ్లు ఓ రోజులో ప్రిపేర్ చేసి ఫుడ్ విలువ దాదాపు రూ.2 లక్షల వరకు ఉంటుందని ఇండస్ట్రీలో టాక్. ప్రభాస్ మనస్తత్వం మనకు తెలిసిందే. ఇంతకంటే ఖర్చు ఎక్కువ అవ్వొచ్చు కానీ తక్కువ మాత్రం అయ్యే చాన్స్ లేదు. ఎందుకంటే మటన్, చికెన్, చేపలు, రొయ్యలు, పీతలు.. వాటితో వివిధ రకాల కాంబినేషన్స్.. రోజుకు అంతమందికి అంటే.. ఆ మాత్రం ఖర్చు ఉంటుందిలే!

# శ్రీరామనవమికి వారణాసి?



మహేష్‌బాబురాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ 'వారణాసి' ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది. గత నెలలో హైదరాబాద్‌లో నిర్వహించిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలను పెంచింది. దాదాపు 1300కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. భారతీయ పురాణాల నేపథ్యంలో సాగే ఈ సాహసగాథను విజువల్ వండర్‌గా తెరపై ఆవిష్కరించేందుకు దర్శకధీరుడు రాజమౌళి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. హాలీవుడ్ నిపుణులు పనిచేస్తున్న ఈ సినిమాలోని కొన్ని సీక్వెన్స్ అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రేక్షకులను అబ్బురపరుస్తాయని చెబుతున్నారు.

ఇదిలావుండగా ఈ సినిమా రిలీజ్‌పై గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లోనే రాజమౌళి క్లారిటీ ఇచ్చారు. 2027 వేసవిలో ప్రేక్షకుల ముందుకుతీసుకొస్తామని చెప్పారు. తాజా సమాచారం ప్రకారం 'వారణాసి' విడుదల తేదీని కూడా మేకర్స్ నిర్ణయించారని వార్తలొస్తున్నాయి. శ్రీరామనవమి సందర్భంగా వచ్చే ఏడాది ఏప్రిల్ 9న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నారని సమాచారం. ఐమాక్స్ ఫార్మాట్‌తో చిత్రీకరిస్తున్న ఈ సినిమాను పలు భారతీయ భాషల్లో విడుదల చేయబోతున్నారు. ప్రియాంకచోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ తదితరుల ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కీరవాణి సంగీతాన్నందిస్తున్నారు.



# సూపర్ నాచురల్ కథలో 'నాగిన్'..

బాలీవుడ్ అగ్ర కథానాయిక శ్రద్ధా కపూర్ ఈ ఏడాది భారీ సినిమాల్లో భాగమవుతున్నది. ప్రస్తుతం ఆమె మరాఠీ నృత్యకారిణి, గాయని విఠాబాయి జీవిత కథ ఆధారంగా రూపొందిస్తున్న 'ఈఠా' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. 'ఛావా' ఫేమ్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన వెంటనే ఆమె 'నాగిన్' అనే సూపర్ నాచురల్ ఫిల్మ్‌లో నటించబోతున్నది. ఐదేళ్ల క్రితమే ఈ సినిమాకు బీజం పడింది. అయితే అనివార్య కారణాల వల్ల సెట్స్‌పైకి రాలేదు. తాజా సమాచారం ప్రకారం ఏప్రిల్‌లో ఈ సినిమా షూటింగ్ మొదలు కానుందని తెలిసింది. ఇందులో శ్రద్ధాకపూర్ నాగిని పాత్రలో కనిపించనుంది. భారీ గ్రాఫిక్స్ హంగులతో రూపొందే ఈ చిత్రంలో ఐకానిక్ నాగిని పాత్రను సరికొత్త పంథాలో ఆవిష్కరించబోతున్నట్లు తెలిసింది.



# ఫ్లాప్.. అయినా 6 నిమిషాలకు 6 కోట్లు..

వరుస విజయాలను అందుకుని స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. సౌత్ టూ నార్త్.. అన్ని వర్గాల ప్రేక్షకులను తన నటనతో మెప్పించింది. దాదాపు రెండు దశాబ్దాలుగా సినీరంగంలో చక్రం తిప్పుతున్న ఈ ముద్దుగుమ్మకు.. ఇప్పుడు మెయిన్ హీరోయిన్ లీడ్ రోల్ ఆఫర్స్ తగ్గిపోయాయి. చాలా కాలంగా ఆమె కేవలం స్పెషల్ పాటలతోనే నెట్టుకొస్తుంది. అటు హిందీలో మాత్రం ఈ అమ్మడు డిమాండ్ వేరేలెవల్ లో ఉంది. ఇటీవలి కాలంలో స్పెషల్ సాంగ్స్ చేస్తూ తనదైన మార్క్ క్రియేట్ చేసుకుంది. జైలర్ సినిమాలో కావాలయ్యా పాటతో మరింత పాపులర్ అయ్యింది. కొన్ని రోజుల క్రితం హిందీలో ఆజ్ కీ రాత్ అనే పాటతో మరింత రచ్చ చేసింది. ఇటీవల రైడ్ 2 సినిమాలో తమన్నా నషా పాటలో మతిపోగొట్టేసింది. ఈ సాంగ్ సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అయ్యింది. అయితే ఈ పాటకు దాదాపు రూ.5 కోట్ల వరకు పారితోషికం తీసుకున్నారని టాక్. ఇక ఇప్పుడు వినిపిస్తున్న సమాచారం ప్రకారం తమన్నా మరోసారి తన రెమ్యునరేషన్ పెంచేసిందట. ఇటీవల గోవాలో జరిగిన ఓ ఈవెంట్ లో 6 నిమిషాల డ్యాన్స్ కోసం దాదాపు రూ.6 కోట్లు తీసుకుందట. ఇప్పుడు ఇదే న్యూస్ ఫిల్మ్ వర్గాల్లో వైరలవుతుంది. సినిమాలు లేకపోయినా.. తమన్నా డిమాండ్ చూసి ఆశ్చర్యపోతున్నారు ఫ్యాన్స్.

# ఒకే స్టేజ్ పై వెంకటేశ్, చిరంజీవి.. మన శంకరవరప్రసాద్ గారు ప్రీ రిలీజ్ ఈవెంట్



మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ మన శంకరవరప్రసాద్ గారు. గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ అనిల్ రావిపూడి.. ఇప్పుడు ఈ సినిమాతో మరోసారి సక్సెస్ అయ్యిందుకు రెడీ అయ్యారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. చాలా కాలం తర్వాత చిరు నటిస్తున్న పక్కా ఫ్యామిలీ ఎంటర్టైనర్ ఇది. ఈ సినిమాపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తుండగా.. అతిథి పాత్రలో కనిపించనున్నారు విక్టరీ వెంకటేశ్. చిరు, వెంకీ ఒకే సినిమాలో కనిపించడడంతో ఈ మూవీ చూసేందుకు అడియన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, ట్రైలర్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఈ సినిమాను సంక్రాంతి పండక్కి జనవరి 12న రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే మన శంకరవరప్రసాద్ గారు సినిమా ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. మరోవైపు విభిన్న కంటెంట్ అంశాలతో.. తనదైన స్టైల్లో వరుసగా ప్రమోషన్ వీడియోస్ షేర్ చేస్తున్నారు డైరెక్టర్ అనిల్ రావిపూడి. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ అధికారికంగా ప్రకటించింది మూవీ టీమ్. ఈ వేడుకను జనవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్నారు. ఈ వేడుకకు చిరుతోపాటు వెంకీ సైతం రానున్నారట. ఇద్దరు కలిసి ఒకే స్టేజ్ పై ప్రేక్షకులను అలరించనున్నారు. వీరితోపాటు లేడీ సూపర్ స్టార్ నయనతార సైతం రానున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి గతేడాది సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్టు అందుకున్న వెంకీ.. ఈసారి చిరుతో కలిసి ప్రేక్షకులను ఎంటర్టైన్ చేయడానికి వస్తున్నారు. ఈ ఏడాది సంక్రాంతి బరిలో 7 సినిమాలు ఉన్న సంగతి తెలిసిందే.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana - 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no: TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN